వేసవిలో తాగునీటి సమస్య లేనట్లే..!



- అలీసాగర్, మాసాని, మంచిప్ప చెరువుల్లో ఆశాజనకంగా నీటి నిలువలు
- నగరానికి వాటి నుంచే నీటి సరఫరా

మార్చి నెలలోనే ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో వేసవిలో నీటి ఎద్దడిపై ఆందోళన చెందుతున్న ప్రజలకు అధికారులు చల్లటి వార్త తెలిపారు. నగరానికి నీటిని సరఫరా చేస్తున్న అలీసాగర్, మంచిప్ప, మాసాని చెరువుల్లో నీటి నిలువలు ఆశాజనకంగా ఉన్నాయని, వేసవి ముగిసే వరకు నీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు రావని అధికారులు పేర్కొంటున్నారు.

నిజామాబాద్‌నాగారం: వేసవి వచ్చిందంటే చాలు, మండిపోయే ఎండలతోపాటు, నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటారు. కానీ ఈ వేసవిలో నగరంలో నీటి సమస్యకు డోకా లేదని మున్సిపల్ అధికారులు పేర్కొంటున్నారు. నగరానికి నీటి సరఫరా చేస్తున్న చెరువుల్లో నీటిసామర్థ్యం బాగానే ఉందని దీంతో వేసవిలో నగర ప్రజలకు నీటి ఎద్దడి రాకుండ చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

అత్యవసరంలో శ్రీరాంసాగర్..

ప్రస్తుతం నగరానికి అలీసాగర్, మాసాని చెరువుల ద్వారా నిజాంసాగర్ కెనాల్స్‌తో నీటి సరఫరా జరుగుతుంది. ఎడపల్లి మండలంలో ఉన్న అలీసాగర్ సామర్థ్యం 1294 అడుగులకుగాను 1284 మేరకు నీటిమట్టం ఉంది. ఇందులోనుంచి నిత్యం నగరానికి 35మిలియన్ లీటర్లు డ్రా అవుతుంది. అలాగే మాసాని నుంచి 20మిలియన్ లీటర్లు నీరు డ్రా అవుతుంది. మంచిప్ప నుంచి 4మిలియన్ లీటర్ల నీరు డ్రా అవుతుంది. మొత్తంగా నగరానికి ప్రతినిత్యం సుమారు 60ఎమ్ఎల్‌డీ(మిలియన్ లీటర్లు) నీరు సరఫరా చేస్తున్నారు. నిజాంసాగర్ ఎండిపోతే, అత్యవసరం అయితే శ్రీరాంసాగర్ నీటినీ ఎత్తిపోతలతో కోస్లీ నుంచి వెనక్కి తీసుకవచ్చి నగరానికి నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు ముందస్తుగానే కార్యచరణ సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇరిగేషన్ అధికారులతో సైతం ఇదే విషయాన్ని తెలియజేశామన్నారు. దీంతో నగర ప్రజలకు వేసవిలో నీటి కష్టాలు లేనట్లేనని చెప్పవచ్చు.



అలీసాగర్‌లో నిల్వ ఉన్న నీరు

జూలై వరకు డోకా లేదు..

నగరానికి వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదు. ప్రజలకు ఇంటింటికీ తాగునీరు ప్రతినిత్యం సరఫరా చేస్తున్నాం. ఇప్పటికే ఇరిగేషన్ అధికారులకు సైతం నీటి నిల్వ గురించి విన్నవిస్తూనే ఉన్నాం. జులై వరకు నీటి సరఫరాకు ఇబ్బందుల రావు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే ట్యాంకర్ల ద్వార నీటిని సరఫరా చేస్తాం.

– మురళీమోహన్, మున్సిపల్ ఇంజినీరింగ్ ఈఈ

నీటి సరఫరా ఇలా..

నగరంలో 60 డివిజన్లు ఉండగా, సుమారు 90వేల నివాసాలు, 4లక్షల జనాభా ఉంది. సుమారు 36 వరకు పెద్దపెద్ద వాటర్ ట్యాంకులు ఉన్నాయి. వీటితోపాటు విలీన గ్రామాల్లో సైతం చిన్నచిన్న వాటర్ ట్యాంకులూ ఉన్నాయి. అధికారికంగా నల్ల కనెక్షన్‌లు 25వేలు అయితే, అనధికారికంగా మరో 20వేల వరకు ఉంటాయి. విలీన గ్రామాల్లో మిషన్‌భగీరథ ద్వారా సైతం నీటి సరఫరా జరుగుతుంది. ప్రతినిత్యం నగరంలో ఉదయం 6గంటల నంచి 7గంటల వరకు గంట పాటు నీటి సరఫరా చేస్తున్నారు.

నేటి చిత్రం..



రైల్వే స్టేషన్ వద్ద అస్తవ్యస్తంగా ఉన్న ఐలాండ్

అధ్వానంగా ఐలాండ్

నిజామాబాద్ నగరంలోని రైల్వేస్టేషన్ ముఖద్వారం వద్ద ఉన్న ఐలాండ్ నిర్వహణ లేక అధ్వానంగా మారింది. రాత్రి అయితే మందుబాబులకు అడ్డాగా మారుతుంది. అధికారులు స్పందించి ఐలాండ్‌లో వివిధ రకాల పూల మొక్కలు నాటి, అందంగా తీర్చిదిద్దాలని, నిర్వహణ సక్రమంగా చేయాలని నగర వాసులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేపట్టాలి

- మేయర్ నీతూకిరణ్
- నగరంలో బీఆర్‌ఎస్ శ్రేణుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న మేయర్ నీతూకిరణ్, ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, బీఆర్‌ఎస్ నాయకులు

నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా చేపట్టి, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. నిజామాబాద్‌లో బుధవారం అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశాల మేరకు ధర్నాచౌక్‌లో ఎల్‌ఆర్‌ఎస్ ఉచితంగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మేయర్ పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో 25.44 లక్షల మంది ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారుల నుంచి రూ.20వేల కోట్లు వసూలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల దగ్గర నుంచి ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు మొదలయ్యాయని, రైతులు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్‌ఎస్ నాయకులు సిర్ప రాజు, కార్యదర్శి ఎనగందుల మురళి, మీర్ మాజాజ్ అలీ, ప్రభాకర్‌రెడ్డి, దండు శేఖర్, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, సుదాం రవిచందర్, ఫయాజ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాల తనిఖీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎల్లమ్మగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈవో దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు మరింత సన్నద్ధం చేయాలని టీచర్లను ఆదేశించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

బడిలో వైజ్ఞానిక ప్రదర్శన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వినాయక్ నగర్‌లో పాఠశాల స్కూల్‌లో బుధవారం సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలు చేపట్టారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిచో ఈనెల 24నుంచి సమ్మె నిర్వహిస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు యూనియన్ ప్రతినిధులు బుధవారం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరను కలిసి వినతిపత్రం అందజేశారు. ఓమయ్య, సుధాకర్ ఉన్నారు.

ఐక్యంగా పోరాడాలి



ఖలీల్‌వాడి: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన వామపక్ష పార్టీలు ఐక్యంగా పోరాడాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయం రాజకీయాల కోసం ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు దండి వెంకట్, వనం సుధాకర్, సిద్ధిరాములు, సబ్బునిలత, మేత్రి రాజశేఖర్, మధు, వడ్ల సాయికృష్ణ, నగేష్, అశోక్‌గౌడ్, జగదీష్, రాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే వేదిక

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు వినియోగదారుల ఫోరం చైర్మన్ రామకృష్ణ తెలిపారు. నగరంలోని డీ–2 సెక్షన్ పరిధిలో బుధవారం ఆయన పరిష్కార వేదిక నిర్వహించారు. రెండు ఫిర్యాదులు రావడంతో అక్కడిక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఈ శ్రీనివాస్‌రావు, ఏడీఈ తోట రాజశేఖర్, ఏవో గంగారాం నాయక్, ఏఈలు సుమిత, శ్రీనివాస్, గంగా శేఖర్ ఉన్నారు.

‘శివరాత్రి’ ఏర్పాట్ల పరిశీలన



నిజామాబాద్ సిటీ: శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో చేస్తున్న ఏర్పాట్లను దేవాదాయ, ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ సుప్రియ బుధవారం పరిశీలించారు. నీలకంఠేశ్వర ఆలయం, శంభునిగుడిలలో ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరిశీలకురాలు బి కమల, ఈవో వేణు, అర్చకులు సుహాస్, మకరంద్, జూనియర్ అసిస్టెంట్ అమ్మరావు ఉన్నారు.

బీఎస్పీ ఇన్‌చార్జిల నియామకం

నిజామాబాద్‌నాగారం: బీఎస్పీ నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా కూరపాటి అరుణజ్యోతి, మహిళా కన్వీనర్‌గా పిప్పెర లావణ్య నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సర్క్యులర్ జారీ చేశారు.

నేడు ధర్పల్లికి ఎమ్మెల్యే రాక

ధర్పల్లి: రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం ధర్పల్లికి వస్తున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ తెలిపారు. ఇందల్వాయి, సిరికొండ, ధర్పల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీల అమలే ప్రభుత్వ లక్ష్యం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సిరికొండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నర్సింగ్‌పల్లి–రాంసింగ్‌తండాకు వెళ్లే మార్గంలో నిర్మించనున్న బ్రిడ్జికి, మహిపాల్ తండాకు వెళ్లే మార్గంలో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఈ నెల 11న పథకాన్ని సీఎం ప్రారంభిస్తున్నారని, నియోజకవర్గానికి 350 ఇళ్లు మంజూరవుతున్నాయని తెలిపారు. రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని సీఎం నేడు ప్రారంభించారని, ఉగాది వరకు అన్ని రైతు వేదికల్లో ఈ కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు. దీని ద్వారా రైతులు నేరుగా ప్రతి మంగళ, శుక్రవారాల్లో శాస్త్రవేత్తల ద్వారా పంటల సాగులో సలహాలు సూచనలు పొందవచ్చన్నారు. పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ఎర్రన్న, సిరికొండ ప్యాక్స్ చైర్మన్ గంగాధర్, నాయకులు నర్సారెడ్డి, రాంరెడ్డి, లియాఖత్‌అలీ, కుందేళ్ల శ్రీనివాస్, సంతోష్, మహిపాల్, రాజారెడ్డి, గౌస్, సంతోష్‌నాయక్, రమేష్, గంగారెడ్డి, నాని పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

సిరికొండ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు రవి, సాగర్, కిషన్, ప్రశాంత్, సరిత, అనిల్, సైదులు, కవిత, ప్రియ, సాయివినయ్, ఖలీమ్, శ్రీధర్, సాయికుమార్, శాంత పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌నాగారం: నిరుద్యోగ యువతకు నిపుణ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్‌కేర్, డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఐటీ, ఎంబ్రాయిడరీ విభాగాల్లో శిక్షణ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని సంస్థ డైరెక్టర్ మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 94931 88966, 9440712542ను సంప్రదించాలన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. నగరంలోని కలెక్టరేట్ ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎండీఎం కార్మికులకు ఈనెల 12లోపు బిల్లులు చెల్లించాలని, లేకుంటే 13నుంచి సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. చక్రపాణి, నర్సింగరావు, సాయమ్మ, హనుమాండ్లు, నాగలక్ష్మి, స్రవంతి, బాలరాజ్, గంగాధర్, విజయలక్ష్మి ఉన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తక్షణమే అమల్జేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి పెద్ది సూరి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ఏళ్లుగా అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్న పేదలకు తక్షణమే డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వాలన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి నగరంలో దొడ్డి కొమురయ్య నగర్, అసద్ బాబానగర్, బహుజన కాలనీ, దుబ్బ ప్రాంతాల్లో పేదలకు నివాసాలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఆ స్థలాలకు పట్టాలు ఇవ్వకపోవడంతో ప్రజాప్రతినిధుల అండతో కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నాయకులు కటారి రాములు, బి సుజాత, పి మహేష్, ఎన్ నర్సయ్య పాల్గొన్నారు.

నాలుగు జీపీల్లో వందశాతం పన్ను వసూలు

మోపాల్: మండలంలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా నాలుగు జీపీల్లో వందశాతం ఇంటి, నీటి పన్నులు వసూలైనట్లు ఎంపీవో ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నాపూర్‌లో రూ.80,392, గుడి తండాలో రూ.59,444, ఒడ్డెర కాలనీలో రూ.31,525, శ్రీరాంనగర్ తండాలో రూ.35,320 వందశాతం పన్నులు వసూలైనట్లు పేర్కొన్నారు. మార్చి చివరి నాటికి మిగతా గ్రామాల్లోనూ వందశాతం లక్ష్యం పూర్తి చేస్తామని, ప్రజలు సహకరించాలని ఎంపీవో కోరారు. వందశాతం పన్నులు వసూలు చేయడంలో కృషి చేసిన సెక్రటరీలు స్వప్న, మృదుల, నర్సింహులు, పద్మజ కుమారిని అభినందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,850	వెండి (కిలో)	75,800
22 క్యారెట్స్	59,800		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సింగ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	వ్యూహం (తెలుగు) - 10.55 ఊరు పేరు భైరవ కోన - 01.30, సమరసింహా రెడ్డి - 4.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 7.30, 10.30
స్క్రీన్-2	చారి-111 (తెలుగు) - 11.00, 1.40, హనుమాన్ - 04.30 వ్యూహం - 07.30 కిక్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మా ఊరి రాజారెడ్డి (తెలుగు) - 10.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 1.30, భూతద్దం భాస్కర్ - 4.20, 10.20, ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 11.00, 1.55, 4.50, 7.45, 10.40
స్క్రీన్-2	డ్యూన్ - 2 (ఇంగ్లిష్) - 10.00 చారి 111 - 1.35, 10.10 వ్యూహం - 4.25 భూతద్దం భాస్కర్ (తెలుగు) - 7.10
స్క్రీన్-3	భూతద్దం భాస్కర్ (తెలుగు) - 12.10, డ్యూన్-2 (ఇంగ్లిష్) - 3.10, 6.40, 10.10
స్క్రీన్-4	ఇంటి నెం.13 (తెలుగు)-1.05, కిక్ - 3.50, ఆర్టికల్ 370 (హిందీ) 7.15
దేవి	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు)
నటరాజ్	ఇంటి నెం. 13 (హిందీ)
లలితామహల్	సమరసింహా రెడ్డి - 11.00, 9.15 కిక్ (తెలుగు) - 2.15, 6.00
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)

ఆర్టీసీలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం







మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు.. మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్.. అమృతాపూర్‌లో మహిళా ఉద్యోగులకు సన్మానం

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంను విజయవంతంగా కావడానికి కృషి చేస్తున్న మహిళ కండక్టర్లు, ఉద్యోగుల పాత్ర కీలకమని ఆర్టీసీ ఆర్ఎం జానీరెడ్డి అన్నారు. నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉత్తమ మహిళ కండక్టర్లు, సిబ్బందిని సన్మానించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిలో శారదా, సుమవాణి, పద్మ(నిజామాబాద్–2 డిపో), రాజశ్రీ(బోధన్), డిపో పరిధిలో ప్రతిభ కనబర్చిన వారిలో రాజకళ, విజయలక్ష్మీ(నిజామాబాద్–1 డిపో), రామదేవి, ఎలవతి, కృష్ణవేణిలు ఉన్నారు. రీజినల్ మేనేజర్ సరస్వతీ, డిప్యూటీ రీజినల్ అధికారులు శంకర్, ఆనంద్, డిపో మేనేజర్లు సాయన్న, పద్మజా ఉన్నారు.

జర్నలిజంలో..

నిజామాబాద్‌నాగారం: జర్నలిజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని, మీడియా రంగంలో పురుషులతో సమానంగా మహిళా జర్నలిస్టులు కూడా పోటీపడటం విశేషమని మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులు, యాంకర్లు, సబ్ ఎడిటర్లను సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు రామకృష్ణ, శేఖర్, సందీప్, మోహన్, గోవింద్ రాజు, ప్రసాద్, రవిచరణ్, సుదర్శన్, ప్రీతం, అహ్మద్, జగన్, మధు, వెంకటేష్, గంగాదాస్, శ్రీకాంత్, రాజేష్, శ్రీనివాస్, నర్సయ్య, రాజేష్, సతీష్, భూమేష్ పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం..

నిజామాబాద్‌రూరల్: మండలంలోని అమృతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ రజిత, ఆశా కార్యకర్త రేణుక, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ హేమలతను సన్మానించారు. హెచ్ఎం పవన్‌కుమార్, ఉపాధ్యాయులు కిషన్, శోభరాణి, ఉమారాణి, సురేష్, విద్యావలంటీర్లు నాగలక్ష్మీ, నీరజ ఉన్నారు.

సంక్షిప్తం

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సిరికొండ: బ్యాంకులు అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఆఫ్ బరోడా జోనల్ మేనేజర్ రితేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బ్యాంకును బుధవారం నూతన భవనంలోకి మార్చారు. జోనల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. త్వరలోనే ఏటీఎం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలను పంపిణీ చేశారు. ఎన్‌డీజీఎం గోవింద్ ప్రసాద్ వర్మ, రీజనల్ హెడ్ చంద్రశేఖర్, మేనేజర్ జయప్రకాష్, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఏపీఎం సత్యానంద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మోపాల్: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు కెంపు భూమయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ బుధవారం పరామర్శించారు. ముత్యం, శ్రీనివాస్, భూమయ్య, నరేష్ నాయక్, కన్నీరాం, సాయిరెడ్డి, సాయిలు ఉన్నారు.

‘వివేకానంద పుస్తకాల’ పంపిణీ



నిజామాబాద్ సిటీ: నగరంలో బుధవారం విద్యార్థులకు వివేకానంద సాహిత్య పుస్తకాలను బాపూజీ వచనాలయం ప్రతినిధులు పంపిణీ చేశారు. వచనాలయం ప్రతినిధులు రామకృష్ణ, ఆరెట్టి లక్ష్మీనారాయణ, లక్కంరెడ్డి, యోగ రామచంద్రం, శశిరేఖ, శ్రీనివాస చారి, బాలకృష్ణ, మధుసూదన చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నగరంలో కాంగ్రెస్ ధర్నా

ఖలీల్‌వాడి: నగరంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్టోరల్ బాండ్ పథకానికి సంబంధించిన వివరాలను బీజేపీ తెలపడం లేదని, ఇందుకు నిరసనగా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఉర్దూ అకాడమీ చైర్మన్



ఖలీల్‌వాడి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను బుధవారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్ హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అకాడమీకి తగిన నిధులు కేటాయించాలని ఆయన డిప్యూటీ సీఎంని కోరారు. ఆన్వేష్‌రెడ్డి, సిరికొండ గంగారెడ్డి ఉన్నారు.